# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 134 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 10 ఏప్రిల్ 2026 | పేజీలు : 4


## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

3 లో





## నెల్లుట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలకే..
- రైతులకు ఇబ్బంది కలిగితే ఊరుకోం..
- స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం

2 లో



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** 'రైతులందరూ ఈ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి. ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి. అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరి ష్కరిస్తాను..' అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం జనగామ మండలం పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్ల పహాడ్, అడవి కేశవపూర్ గ్రామాల్లో ఐకేపీ ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా గారు మాట్లాడుతూ పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్లపహాడ్, అడవి కేశవపూర్ ప్రాంత రైతు లందరూ ఈ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోలని కోరారు. ధాన్యం అమ్మకాలలో సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి. అవసరమైతే సివిల్ సప్లై డీఎం, కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ తప్పకుండా అందుతుం దని స్పష్టం చేసారు. పాత బకాయిలు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలి. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెండున్నరేళ్లుగా రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని వెల్లడించారు. గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.








# నెల్లుట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- **ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
- **అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలకే..**
- **రైతులకు ఇబ్బంది కలిగితే ఊరుకోం..**
- **స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం**

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. గురువారం లింగాలఘణపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాలోనే మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత**

నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలను క్రమశిక్షణతో పనిచేసే మహిళా సంఘాలకే కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్రాల వద్ద



రైతులకు ఎండ తగలకుండా టెంట్లు, తాగునీరు, టార్పాలిన్లు, రాత్రి వేళ విద్యుత్ సౌకర్యం మరియు వాచ్‌మెన్లను ఏర్పాటు చేయాలని అధికారులను (ఏపీఎం & డిపి ఏం) ఆదేశించారు. దొడ్డు రకానికి ₹2360, సన్నాలకు ₹2380 మద్దతు ధర లభిస్తుందని, రైతులు 17% తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు. పంట అమ్మిన 34 రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత:గత పాలకులు డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో మాటలు చెప్పి మోసం చేశారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తోందని అన్నారు. నెల్లుట్లలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఆయన, త్వరలోనే గ్రామానికి మరో 50 ఇళ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

**గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు**

నెల్లుట్ల గ్రామాన్ని నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.జనగామ డ్రైనేజీ నీరు నెల్లుట్ల చెరువులోకి రాకుండా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు.జాతీయ రహదారి వద్ద యూటర్న్ మరియు వాగుపై చెక్ డ్యామ్ కం రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం మండలంలోని 16 మంది లబ్ధిదారులకు ₹5.08 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బెన్షాలోమ్, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, తహసీల్దార్, ఎంపిడివో మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి అంగన్‌వాడీ సేవలు

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
- **అంగడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రతి కుటుంబానికి అంగన్వాడీ సేవలను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు.గురువారం,జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ కష్టపడి, చిత్తశుద్ధితో పని చేయాలని, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను సాంకేతికతతో మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని చెప్పారు.స్మార్ట్ ఫోన్ల ద్వారా డేటా ఎంట్రీ, హాజరు నమోదు, పోషకాహార వివరాలు, ఆరోగ్య సమాచారాన్ని సరైన విధంగా పారదర్శకంగా నమోదు చేయాలని, దీని వల్ల సేవల పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు.అంగన్వాడీ టీచర్లు ఈ ఫోన్లను సమర్థవంతంగా వినియోగించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో చేరేలా కృషి చేయాలని సూచించారు.అలాగే, పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి లబ్ధిదారునికి సేవలు అందేలా చూడాలని ఆదేశించారు.ఏ సమస్య ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా ఈ స్మార్ట్ ఫోన్లను సరిగా ఉపయోగించుకోవాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాల కోసం ప్రభుత్వ భవనాల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రైవేట్ భవనాల వినియోగాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని, వారంలోగా అందుకు సంబంధించిన అంచనాల నివేదికను తమకు సమర్పించాలని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.. అంగన్వాడీల్లో మెరుగైన సేవలు అందించే దిశగా టెక్నాలజీని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని, లబ్ధిదారుల వివరాలను క్లుప్తంగా ఆయా యాప్ లలో నమోదు చేయాలని సూచించారు.తదనంతరం జిల్లాకు సంబంధించి సెక్టార్ ల వారీగా అంగన్వాడీ టీచర్లు, బ్లాక్ కోఆర్డినేటర్ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు వారు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కోదండ రాములు, సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శారద, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# బాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ మండలం చౌడారం లోని పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ముగింపు కార్యక్రమం ప్రిన్సిపల్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్ష ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా గత మూడు నెలలుగా విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థినిలకు ఆత్మ రక్షణ విద్యలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఆత్మ రక్షణ విద్యద్వారా బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపడం,శారీరక దాడులు, ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు, తమను తాము కాపాడుకోవడానికి ఈ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణలో విద్యార్థినులకు పంచులు, కిక్కులు, బ్లాక్స్, కటాస్, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చారు. విద్యార్థినిలు పట్టుదలతో నేర్చుకోవడం చూసి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.



# సబ్ జైల్‌లో వైద్య శిబిరం ఏర్పాటు

## పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగం గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 12 వ తేదీ వరకు జరుగుతున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం జనగాం సబ్ జైలు లో క్షయ, హెచ్ఐవీ, హెపటీస్, కంటి, ఎక్సరె పరీక్షలను, జనరల్ మెడిసిన్, చర్మ సంబంధ సమస్యలపై 23 మంది ఖైదీలకు పరీక్షలు నిర్వహించారు. ఖైదీల కోసం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్వయంగా పర్యవేక్షించి, వారికి నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు మరియు ఔషధాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మెడికల్ అధికారులకు సూచించారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**జనగామ, మన చౌరాస్తా :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద అయిదో రోజు హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు అందరితో యోగా సాధన చేయించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో యోగా సాధనను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆయుష్ విధానాలు ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడతాయని చెప్పారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని *డీఎంహెచ్ఓ* తెలిపారు. యోగా ద్వారా శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా పొందవచ్చన్నారు. యోగా సాధనలో ఆసనాలు (శరీర భంగిమలు), ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు), ధ్యానం



(మెడిటేషన్) వంటి అంశాలు ఉంటాయని, నిత్యం యోగా చేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఒత్తిడి తగ్గుతుందని, నిద్ర మెరుగుపడుతుందని, అలాగే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించడంలో కూడా యోగా ఉపయోగపడుతుందని జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరించారు. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం కేటాయించి యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని స్పష్టం చేశారు. యోగా కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, ఆయుష్ వైద్యాధికారులు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.











# రోడ్డు భద్రతపై స్పెషల్ ఫోక్ పెట్టాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో పాల్గొన్న వరంగల్ సీపీ అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారాంతపు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. సమావేశంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జాన్ నర్సింహులు, ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, శ్రీనివాస్, రమేష్ లు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని వినతి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పెద్ద డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతూ మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గత ఏడాది ప్రారంభమై సగంలో నిలిచిపోయిన పెద్ద డ్రైన్ పనులను వెంటనే పునఃప్రారంభించి, జూన్ రెండో వారంలోపు పూర్తి చేయాలి. వర్షాకాలం ప్రారంభం కాకముందే ఈ పనులు పూర్తి చేస్తేనే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు.డ్రైనేజ్ వెడల్పును 4 మీటర్లుగా నిర్మించడం వల్ల స్థానికుల ఇళ్లు, ప్రహరీ గోడలు దెబ్బతినే అవకాశం ఉంది. కావున, సాంకేతిక అంశాలను పరిశీలించి వెడల్పును కొంత తగ్గించాలని కోరారు.సెయింట్ మేరీస్ స్కూల్ రోడ్డుపైకి మురుగునీరు చేరడం వల్ల పాఠశాల విద్యార్థులు, జి.ఎం.ఆర్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుర్వాసనతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చూస్తామని మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**దేవరుప్పల, మన చౌరాస్తా :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పొట్టిగుట్ట తండాలో గుడుంబా తయారీ జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఇంటి ఆవరణలో గుడుంబా బట్టితో పాటు సుమారు 200 లీటర్ల బెల్లం పానకం లభ్యమై వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. అదేవిధంగా మూడు లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్సై సృజన్ కుమార్ హెచ్చరిస్తూ ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ ఆపరేషన్లో పోలీస్ సిబ్బంది గౌస్ పాషా, సత్యనారాయణ పాల్గొన్నారు.

### డెకాయిట్ బ్లాక్ బస్టర్

# అందుకోవాలి

**సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్**

కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.



Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**